

మనిషిని మహోన్నతుడిగా
తీర్చిదిద్దేది విద్య ఒక్కటే..
- మహాత్మా జ్యోతీరావ్ పూలే


# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com



**పాఠకులకు విజ్ఞప్తి :**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్య క్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.



సంపుటి : 01 | సంచిక : 38 | ఎడిటర్ : నరేష్ సాకే | వారసంచిక ( 11-04-2021 ) | పేజీలు : 5

/ janaswaramNEWS / 9642067900


## తెలంగాణలో జనసేన పార్టీ సేవలు మరింత బలోపేతం



తెలంగాణ ( జనస్వరం ) : జనసేన పార్టీ కార్యకర్తల వేడుకల మధ్య జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని గురువారం స్థానిక శ్రీ శ్రీ సర్కిల్‌లో ఆ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ తాళ్లూరి రామ్ ప్రారంభించారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో ఖమ్మం నగర కమిటి అధ్యక్షులు మిరియాల జగన్, ఖమ్మం నగర సమన్వయకర్త యండి సాధిక్ అలీతో కలిసి ఆయన మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాలు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు రెండు కళ్లువంటివని, రెండు రాష్ట్రాల అభివృద్ధికి ఆయన పోరాడుతున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాల మేరకు రెండు రాష్ట్రాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేస్తున్నారని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషిచేసే క్రమంలో ఖమ్మంలో జనసేన పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించటం జరిగిందని రామ్ తాళ్లూరి తెలిపారు. ప్రశ్నించేతత్వంతో పార్టీ ఏర్పడిందని ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ నాయకులనైనా, అధికారులనైనా ప్రశ్నిస్తుందని, తద్వారా సమస్యల పరిష్కారంలో ముందుంటామని తెలిపారు. ఖమ్మం కార్పోరేషన్ ఎన్నికలతో పాటు, భవిష్యత్‌లో జరిగే అన్ని ఎన్నికల్లోను జనసేన పార్టీ పోటీచేస్తుందని తెలిపారు. ఖమ్మం జిల్లా ప్రజలు రాజకీయ చతురతను ప్రదర్శిస్తారని, మంచివారిని ఎన్నికల్లో గెలిపిస్తారని దీనికి తగ్గట్లుగానే రానున్న రోజుల్లో జరిగే అన్ని ఎన్నికల్లో జనసేన పార్టీ విజయ ఢంకా మ్రోగిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. తొలుత నగరంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో వెయ్యిమందితో భారీ బైక్‌ర్యాలీ నయాబజార్ నుండి మయూరి సెంటర్, పాతబస్టాండ్ వైరారోడ్డు, జెడ్పీ సెంటర్, టూటౌన్ పోలీస్‌స్టేషన్, రోటరీనగర్ మీదుగా శ్రీ శ్రీ సర్కిల్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన జనసేన పార్టీ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. అనంతరం నూతన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, కార్యకర్తల మధ్య పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్యమ్‌ఖాన్, తెలంగాణ ఇంచార్జ్ నేమూరి శంకర్‌గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శి వివి రామారావు, జీహెచ్‌ఎంసీ అధ్యక్షులు రాధారామ్ రాజలింగం, సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యదర్శి దుంపటి శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ ఇంచార్జ్ ఆకుల సుమన్, యువజనవిభాగం అధ్యక్షులు లక్ష్మణ్‌గౌడ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు సంపత్‌నాయక్, మహిళా నాయకురాలు కావ్య, ఖమ్మం నగర ప్రధానకార్యదర్శి సురభిసూరజ్ కిరణ్, జిల్లా, నగర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## దూసనపూడి సర్పంచ్ మీద హత్యాయత్నం వైసీపీ రాక్షసత్వానికి నిదర్శనం



భీమవరం ( జనస్వరం ) : భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలంలోని దూసనపూడి గ్రామ సర్పంచ్, జనసేన నాయకుడు శ్రీ యర్రంశెట్టి నాగసాయి గారిపై వైసీపీ వర్గంవారు హత్యాయత్నానికి పాల్పడటం అధికార పార్టీవాళ్ళ రాక్షసత్వాన్ని తెలియచేసింది. భీమవరం ప్రాంతంలో వైసీపీని పంచాయతీ ఎన్నికలలో ప్రజలు ఛీత్కరించారు. అదే ఫలితం ఇప్పుడు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందనే ఉద్దేశంతోనే జనసేన నాయకులని, ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తోంది ఆ రాక్షస పార్టీ. శ్రీ యర్రంశెట్టి నాగసాయి గారిపై హత్యాయత్నాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ ఘటన గురించి తెలుసుకున్న శ్రీ పవన్ కల్యాణ్ గారు ఎప్పటికప్పుడు శ్రీ నాగసాయి గారి ఆరోగ్యం గురించి వాకబు చేస్తున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరవాసరం మండలంలోని మత్స్యపురి గ్రామంలో జనసేన మద్దతుదారులు పంచాయతీ ఎన్నికల్లో గెలిచాక వైసీపీ గూండాలు చేసిన దాడులు, భీమవరం ఎమ్మెల్యే సృష్టించిన భయానక పరిస్థితులకు దూసనపూడి సర్పంచ్ మీద హత్యాయత్నం కొనసాగింపుగా ఉంది. కచ్చితంగా ఇలాంటి దాడులకు బలంగానే ప్రజాస్వామ్య పద్ధతుల్లో బదులిస్తాం. ( మిగతా 3 లో )

## జనసేన అభ్యర్థులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ



ధర్మవరం ( జనస్వరం ) : ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా జడ్పిటిసి ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యక్ష దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికీ మాయని మచ్చని జనసేన పార్టీ రాష్ట్ర పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు చిలకం మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిలకం మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ రేగాటి పల్లి గ్రామంలో జెడ్‌పిటిసి ఏజెంట్‌గా కూర్చున్న నా భార్య చిలకం ఛాయాదేవి పై ఎమ్మెల్యే కేతిరెడ్డి అనుచరులు పలువురు వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రత్యక్ష దాడులకు దిగి మా ఇంటిలోని కారు అద్దాలను ధ్వంసం చేశారని ఇలాంటి నీచ రాజకీయాలకు పాల్పడుతున్న వైఎస్‌ఆర్సిపి నాయకులకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం పలుకుతారు అన్నారు. రోజురోజుకు ధర్మవరం నియోజకవర్గంలో అధికార ( మిగతా 3 లో )

## తిరుపతిలో జనసేన — బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాధికారంలో సామాజిక న్యాయం — అణగారిన వర్గాల సమావేశము



తిరుపతి ( జనస్వరం ) : తిరుపతి ఉప ఎన్నికల్లో భాగంగా జనసేన – బీజేపీ పార్టీలు సంయుక్తంగా రాజ్యాధికారంలో సామాజిక న్యాయం – అణగారిన వర్గాల సమావేశము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు గారు మాట్లాడుతూ అణగారిన వెనుకబడిన సామాజిక వర్గాలకు బిజెపి, జనసేన పార్టీలు ప్రాధాన్యత ఇస్తుందిని అన్నారు. ఒక ఛాయ్ వాల మోడీని ప్రధాని చేయడం, అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేయడం, ఇప్పుడు ఒక వెనుకబడిన కులానికి చెందిన మాజీ ఐఏఎస్ అధికారిని రత్నప్రభకి తిరుపతి ఎంపీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం ఒక బీజేపీ పార్టీకే సాధ్యం అయిందన్నారు. ఇదే బిజెపి విధానం బీజేపీ అధికారంలో ఉన్న దేశంలోని అన్ని ప్రాంతాలలో ఇదే విధానం కొనసాగుతూ ఉందన్నారు. తిరుపతి ఉప ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఎంపీగా గెలుపొందిన ఈ ప్రాంతంలోనే కాక రాష్ట్రమంతటా కూడా ఇదే విధానం అమలులో ఉంటుంది. వెనుకబడిన అణగారిన వర్గాలకు ప్రాధాన్యత ఇవ్వడం వారిని ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేయడం మా లక్ష్యం అన్నారు. దేశ ప్రజలకు సోషల్ ఈక్వాలిటీ ఇచ్చే ఏకైక పార్టీ అని అన్నారు. ' sabka saath sabka vikas' నినాదానికి అర్థం ప్రతి ఒక్కరికీ సామాజిక సమానత్వం కల్పించడం, ఈ విధానానికి బిజెపి కట్టుబడి ఉంటుందని, ( మిగతా 3 లో )

## రైతుల దీక్షకు అండగా నిలుస్తున్న ఎచ్చర్ల జనసేన పార్టీ నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారు



ఎచ్చర్ల ( జనస్వరం ) : ఎచ్చెర్ల నియోజకవర్గం చిలకపాలెం గ్రామానికి సంబంధించిన 200 మంది సాగు రైతుల కష్టాలను తీర్చాలని గత నాలుగు నెలలుగా చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని పరామర్శించిన ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకులు శ్రీమతి కాంతి శ్రీ గారు. కాంతి శ్రీ గారు ఈ సమస్యను కలెక్టర్ గారు వరకు తీసుకెళ్లే బాధ్యత నాది భరోసా ఇచ్చారు. అలాగే ఒక రోజు పార్టీ తరపునుంచి జనసైనికులు, నాయకులతో కలిసి ఒక్కరోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొంటాను తెలియజేయడం జరిగింది. ఈ సమస్య తీరే వరకూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రైతులను చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు నెలలుగా 200 మంది సాగు రైతులు రిలే నిరాహారదీక్ష చేస్తున్న అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వం పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అని అన్నారు.

## సంపాదకీయం

# సినిమా....




ఈ రోజు, సినిమా వినోదాత్మకతకు, అత్యంత ఇష్టమైన, శక్తివంతమైన మాధ్యమాలలో ఒకటిగా మారింది. ఒక సంస్కృతిని అభివర్ణించడంలో గానీ, విమర్శించడంలో గానీ లేదా సమకాలీన సమస్యను పరిష్కరించడంలో గానీ సినిమాలు నిర్మాణాత్మక పాత్ర పోషిస్తాయి. భారతీయ సంస్కృతి, భారతీయ ప్రజల ఆలోచనా, సినిమా వేరు కాదు అని చెప్పినా అతిశయోక్తి లేదు. వినోదాత్మక అనగానే మనకు ముందు గుర్తొచ్చేది సినిమా. సినిమా ఎక్కువ శాతం ప్రజల జీవితాల్లో ఉత్సాహాన్ని నింపడానికి ఒక పెద్ద వేదికగా ఖ్యాతిగాంచింది.

దిన దిన ప్రవర్తమానం చెందుతూ, కథలను కూరుస్తూ, ప్రజల మనోభావాలు దృష్టిలో పెట్టుకుని కొత్త కొత్త కథలతో మొదట భారతీయ చిత్రమైన "హరిశ్చంద్ర" సినిమా నుంచి శతాబ్ధ కాలంలో ఎన్నో ఓనమాలు నేర్చుకుంటూ, వినోదాన్ని పంచుతూ, ఆలోచనలను రేకెత్తిస్తూ, దేశ భక్తిని పెంపొందిస్తూ నవరసాలను తనలో మమేకం చేసుకుని ప్రపంచంలోనే మూడవ అత్యంత ప్రసిద్ధి గాంచిన భారతీయ సినిమాని చూసి అందరం గర్వపడాలి. సినిమాల ద్వారా మనం ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చు...

ఉదాహరణకు, రాజమౌళి గారి దర్శకత్వంలో వచ్చిన "మగధీర" అనే సినిమాని చూసుకుంటే అందులో శ్రీహరి పోషించిన "షేర్ ఖాన్" అనే పాత్ర మరణించి శ్రీకాకుళంలో సల్మానుగా మళ్లీ జన్మిస్తారు. అసలు నిజంగా షేర్ ఖాన్ అనే రాజు ఉన్నాడా అనే కుతూహలంతో అంతర్జాలంలో వెతకగా తెలిసిన విషయం ఏమిటంటే షేర్ ఖాన్ అనే రాజు నిజంగా శ్రీకాకుళంనీ పాలించాడు. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత పెద్ద మసీదు ఆయనే కట్టాడు. ఇదే కాదు బాహుబలి మనందరికీ ఒక వినోదాత్మక చిత్రం, కానీ బాహుబలి ఎవరు?? అని అన్వేషించే కర్ణాటకలో ఉన్న "బాహుబలి" జైన గురువు గురించి తెలిసింది. అలాగే KGF బంగారు గనులు గురించి, ఇలా చాలా విషయాలు తెలుసుకునే ప్రయత్నం చెయ్యొచ్చు. కేజీఎఫ్ చిత్రం విడుదల అయిన కొన్ని రోజులకు దశాబ్ధాలుగా మూతపడిన ఆ బంగారు గనులను పునరుద్ధరించాలని భారత ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన విధితమే.

కేవలం సినిమాలు మాత్రమే కాకుండా ఎన్నో లఘు చిత్రాలు(short films), డాక్యుమెంటరీలు వాటి వంతుగా భారత సినీ ప్రస్థానానికి మేలు చేస్తూనే ఉన్నాయి. చిన్న పసి మనసులు అర్థం చేసుకోలేని తల్లి తండ్రుల గురించి వచ్చిన "తారే జమీన్ పర్" లాంటి చిత్రాలు కానీ, పుట్టిన నేలకు ఏదైనా చెయ్యాలి అని సంకల్పించే "స్వదేశ్" లాంటి చిత్రాలు కానీ సానుకూల మార్పును తీసుకురావడంలో కీలక పాత్ర పోషించాయి. కేవలం సామాజిక స్పృహ ఒక్కటే కాకుండా ఎన్ని బాధలు ఉన్న ఒక రెండు గంటల పాటు అన్నీ మర్చిపోయి సరదాగా వినోదం పొందే చిత్రాలు కూడా వీక్షకుల మెప్పు పొందుతూనే ఉన్నాయి. అభిమాన నటుడు నడిచినా, వెరైటీగా దువ్వినా, మీసం తిప్పినా, బీడీ కాల్చిన, ఒళ్లు వంకర్లు చేసి స్టెప్పులు వేసినా,ఒక గుద్దుకు పది మంది ఎగిరి అంత దూరంలో పడినా ఏదో సాధించాం అనుకునే అంతా సొంతం చేసుకోవడం కూడా భారత సినిమా ఇంత మన్నన పొందడానికి ఒక కారణమనే చెప్పొచ్చు.

భారతీయ సినిమా పరిశ్రమ ప్రారంభమైనప్పటి నుండి నిర్ణీత కాలంలో అభివృద్ధి చెందింది. కొన్ని దశాబ్దాల క్రితం విడుదలైన రోజున పెద్ద తెరపై సినిమా చూడటం దేశంలోని పరిమిత రాష్ట్రాలు, పరిమిత ప్రాంతాలు, ఆర్థిక పుష్టి కలిగిన ప్రజలకు మాత్రమే పరిమితం చేయబడింది. రిక్షా బండి మీద పేపర్లు పంచుతూ "నేడే విడుదల, నేడే చూడండి, ఆలోచిస్తే ఆశా భంగం" నుంచి ట్రైలర్లు, టీజర్లు, టీజర్లకు టీజర్లు, ఫస్ట్ లుక్కులు, ఫస్ట్ లుక్కుకి ప్రివ్యూలు అని ఈ రోజు సినిమా జనానికి మరింత దగ్గరవడానికి దొరికిన ప్రతి మార్గాన్ని వినియోగిస్తూ సాంకేతికతను అంది పుచ్చుకుని అందులో చాలా బాగా సఫలమైంది అనే చెప్పాలి; సిఇఓలు, బ్రాండ్ నిపుణులు, మార్కెట్ నిపుణులు సహా తయారీదారులు, ప్రకటనదారులు, బ్రాండ్లు మరియు ఇన్ఫ్లుయెన్సర్ కమ్యూనిటీ వారి వ్యాపార ప్రయోజనాల కోసం వెండితెరను, బుల్లి తెరను మొదటి అస్త్రంగా భావిస్తున్నారు. ఈ సాంకేతిక అభివృద్ధి ఫలితంగా, అనేక కార్పొరేట్‌లు తమ చివరి ప్రయత్నం వరకు ప్రేక్షకులతో కనెక్ట్ అయ్యే దిశగా ప్రజలు అత్యంత ఇష్టపడే వేదికల్లో ఒకటిగా అవతరించిన సినిమా వైపే మొగ్గు చూపుతున్నారు.

భారతదేశంలో, నాణ్యమైన సినిమాలకు ఎప్పుడూ డిమాండ్ ఎక్కువే. అదే డిమాండ్ సినీ పరిశ్రమకు వినూత్న మరియు నాణ్యమైన విషయాలతో ముందుకు రావడానికి మార్గం సుగమం చేసింది. భారతీయ సినిమా పరిశ్రమలో బాలీవుడ్ ఆర్థిక అంశాల విషయంలో ఎప్పుడు పెద్ద పాత్ర పోషించింది. కానీ ఆ ధోరణి మారుతూ వచ్చింది. చిన్న పట్టణాలు మరియు ప్రాంతీయ చలనచిత్రాలు కూడా క్లిష్టమైన పాత్ర పోషిస్తున్నాయి. ఇది ఇకపై కేవలం బాలీవుడ్ పరిశ్రమ కాదు. భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రపంచంలోనే అతిపెద్దది, ఏడాదిలో నిర్మించిన చిత్రాల సంఖ్య పరంగా, ప్రతి సంవత్సరం సుమారుగా 1800 సినిమాలను 25+ భాషలలో నిర్మిస్తున్నారు. వివిధ కారణాల వల్ల, ఎక్కువ వెసులుబాటు, ప్రజలలో మరింత ఎక్కువగా వ్యాప్తి చెందడం వల్ల సినిమా పరిశ్రమలో 2017 తర్వాత చాలా భారీ మార్పులు చోటు చేసుకున్నాయి. సాంకేతిక పురోగతి ప్రారంభించబడి చివరి మైలు కనెక్టివిటీ దిశగా ప్రయాణించేందుకు పెద్ద పాత్ర పోషిస్తుంది. విదేశాలలో విడుదలలు మరియు గ్రామీణ వ్యాప్తి కారణంగా ఈ విభాగం 2017 సంవత్సరంలో దాదాపు 30 శాతం పెరిగింది. ఇటీవలి పరిశ్రమ పిడబ్ల్యుసి నివేదిక ప్రకారం, 2021 నాటికి భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద సినిమా మార్కెట్‌గా అవతరించనుంది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో భారత మీడియా మరియు వినోద పరిశ్రమ క్రమంగా వృద్ధి చెందుతుంది. ఈ పరిశ్రమ 2021 నాటికి రూ .2,91,000 కోట్లు దాటవచ్చని, ఇది 2017 మరియు 2021 మధ్య 10.5 శాతం కాంపౌండ్ వార్షిక వృద్ధి రేటు (సిఎజిఆర్) వద్ద పెరుగుతుందని అంచనా వేశారు. ఇటీవలి FICCI-EY నివేదిక ప్రకారం, దేశంలో నిర్మించిన చిత్రాలలో, 17 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, బాలీవుడ్ ఏటా నెట్ బాక్స్ ఆఫీస్ వసూళ్లకు దాదాపు 40 శాతం వాటా ఇస్తుంది. దాదాపు 29 ఇతర భారతీయ భాషలలో నిర్మించిన సినిమాలు 75 శాతం విడుదలైనా కానీ అవి వార్షిక దేశీయ బాక్సాఫీస్ వసూళ్లకు సుమారు 50 శాతం మాత్రమే దోహదం చేస్తున్నాయి. మిగితా శాతం హాలీవుడ్ మరియు అంతర్జాతీయ చిత్రాల నుండి సమకూరుతుంది.

2017 సంవత్సరంలో 100 కోట్ల క్లబ్‌లో చేరిన చిత్రాలు తొమ్మిదికి పైగా ఉన్నాయి. 2018 లో ఇది 12+ మరియు 50 కి పైగా చిత్రాలు మొత్తం బాక్సాఫీస్ వసూళ్లకు సుమారు 98 శాతం తోడ్పడ్డాయి. బాహుబలి 2, రోబోట్ 2.0 వంటి కొన్ని బ్లాక్ బస్టర్లు ఇప్పటికే కొన్ని కొత్త సంఖ్యా ప్రమాణాలను నిర్ణయించాయి. 2016 లో రూ.10.50 బిలియన్లతో పోల్చితే తెలుగు వంటి ప్రాంతీయ చలన చిత్ర పరిశ్రమలు 2017 లోనే 47.5 శాతానికి పైగా వృద్ధిని సాధించాయి. నికర దేశీయ వసూలు రూ.15.30 బిలియన్లుగా అంచనాకి రావడం జరిగింది. తమిళం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, పంజాబీ, బెంగాలీ మొదలైన ప్రాంతీయ చిత్రాలు కూడా మంచి వృద్ధి చూపించాయి.

క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పరిశ్రమ ఎక్కువ ఆదాయాన్ని సంపాదించడానికి సంవత్సరంలో మంచి సీజన్ అనే చెప్పాలి. డిసెంబర్, జనవరి నెలలు సంవత్సరంలో సినీ పరిశ్రమకు బంగారు రోజులు అనే చెప్పాలి. ప్రజలు సెలవులు తీసుకోవటానికి లేదా వారి కుటుంబంతో పండగ కలిసి జరుపుకోవడానికి, సమయాన్ని ఇష్టమైన వాళ్లతో గడపడానికి ఇష్టపడే సమయం ఇది. ఇతర పర్యటనలు, వినోదాలు చాలా మందికి ఖరీదైన వ్యవహారంగా మారుతున్నందున, ప్రజలు ఆనందాన్ని పెద్ద తెరపై సినిమాలు చూడటానికి ఇష్టపడతారు అనేది వాస్తవం. సాంప్రదాయకంగా, సీజన్ యొక్క స్ఫూర్తిని పెంచడానికి సినిమాలు మన సమాజంలో పెద్ద పాత్ర పోషించాయి, పోషిస్తాయి, పోషిస్తూనే ఉంటాయి. ఇలాంటి సినిమా అంటే కేవలం వినోదమే కాకుండా ఎన్నో కుటుంబాల జీవనోపాధి అని కూడా మనం మరచిపోకూడదు. ఈ కుటుంబాలు బతకాలి అంటే సినిమా బతకాలి. సినిమా బతకాలి అంటే సినిమా హాల్లు, యాజమాన్యం బతకాలి.

రాష్ట్ర ప్రభుత్వాలు, ఆ ప్రభుత్వాలలో ఉండే పెద్ద మనుషులు "నా పెన్సిలు తీసేసాడు, సాయంత్రం వీడి సైకిలు గాలి తీసేయాలి" అనే ఎదగని మనస్తత్వం నుంచి బయటకి వచ్చి అన్ని విషయాలు పరిగణలోకి తీసుకుని కక్ష కట్టి సినిమాని నమ్ముకునే కుటుంబాల కడుపు కొట్టరని ఆశిద్దాం..!!!

రాజుల ఘన చరితలు, బ్రిటీషువారి పాలనను వ్యతిరేకించిన ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలను బుర్ర కథలుగా, హరి కథలుగా, వీధి నాటకాలుగా చూసి చూసి అదే మిళితమైన మన రక్తంలో సినిమా ఎప్పుడో ఉంటుంది.. ప్రకృతిలో రంగులు ఉన్నంత వరకు భారత దేశంలో సినిమా ఉంటుంది.. ప్రభుత్వాలు శాశ్వతం కాదు, సినిమా శాశ్వతం !!!

సర్వేజనా సుఖినోభవంతు...!!!

#Written By
వాసుదేవ్
ట్విట్టర్ ఐడి : @nirvana_vasudev

ఆడ పిల్లలకు మాత్రమే ఎందుకు ఈ కష్టం? ఒక నిజాన్ని గెలిపించడానికి, తన హక్కులు పొందడానికి మహిళలు ఎందుకింత పోరాడాలి? సమస్య ఎక్కడ ఉంది? అనే అంశాలపై 'వకీల్ సాబ్' సినిమా దృష్టి సారించింది. అమ్మాయిలు తమకు నచ్చిన బట్టలు వేసుకుంటే తప్పు, గట్టిగా మాట్లాడితే తప్పు, నవ్వితే తప్పు. మానవ సహజమైన పనులేవీ అమ్మాయిలు చెయ్యకూడదు. ఎందుకు? అనే కథాంశంమే "





గమనిక : మీకు కావాల్సిన న్యూస్ మీద క్లిక్ చేస్తే ఆ న్యూస్ కి సంబంధించిన తదితర వెబ్సైట్ లో న్యూస్ చదవగలరు.

## దూసనపూడి సర్పంచ్ మీద హత్యాయత్నం వైసీపీ రాక్షసత్వానికి నిదర్శనం

( మొదటి పేజీ తరువాయి )

ఎన్నికల సమయంలో వైసీపీ గూండాలు ప్రత్యర్థులపైదాడులకుపాల్పడి,హత్యాయత్నానికి ఒడిగడుతుంటే పోలీసు యంత్రాంగం ఎందుకు అదుపు చేయలేకపోతుంది? నిన్నటి పరిషత్ ఎన్నికల్లో వైసీపీ వాళ్ళు యధేచ్ఛగా రిగ్గింగ్ కు పాల్పడటం చూశాక రాష్ట్ర ఎన్నికల సంఘం చేష్టలుడిగి, అలంకారప్రాయంగా మారిందన్న విషయం ప్రజలకు అర్ధమైంది. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం పెరికపాడు పోలింగ్ బూత్ లో.. ఓటర్లు వెళ్ళక ముందే బ్యాలెట్ పత్రాలపై వైసీపీ గుర్తుపై ముద్రలు వేశారంటే ఇక ఎన్నికలు ఎందుకు? తప్పుల తడకగా బ్యాలెట్ పత్రాలు ముద్రించారు... మరో చోట జనసేన పార్టీ గాజు గ్లాసు గుర్తు లేదు.. జనసేన ఏజెంట్లను పోలింగ్ బూత్ లోకి అనుమతించరు... ఇక ఎవరి కోసం ఈ ఎన్నికలు? ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాల్జేసిన ఇలాంటి ఘటనలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఎందుకు మౌనం వహిస్తున్నారు? పోలింగ్ ప్రక్రియలో చోటు చేసుకున్న అక్రమాలపై అన్ని వివరాలతో అఫిడవిట్ దాఖలు చేస్తాం. ఎన్నికల ప్రక్రియకు ఎక్కడైతే విఘాతం కలిగిందో, ఎక్కడైతే రిగ్గింగ్ చేశారో అక్కడ కచ్చితంగా రీ పోలింగ్ నిర్వహించాలి అని నాదెండ్ల మనోహర్ గారు డిమాండ్ చేశారు.

## సీఎం నివాస ప్రాంత పేదల ఆందోళన....జనసేన భరోసా



గుంటూరు ( జనస్వరం ) : తాడేపల్లిలో ముఖ్యమంత్రి నివాస సమీపంలోని గృహాలు ఆయనకి అడ్డుగా భావించి తొలగిస్తారనే భయాందోళనలు ఆ ప్రాంతవాసుల్లో వ్యక్తమవుతున్నాయి. దాదాపు 35 సంవత్సరాల నుంచి అక్కడ నివసిస్తున్న 350 నిరుపేద కుటుంబాలకు ఈ బెంగ పట్టుకుంది. ఆంధ్రరత్న కట్ట అమరారెడ్డి కాలనీ ప్రజలు శుక్రవారం ఉదయం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావుని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. వాలంటీర్లు, అధికారులు మా కుటుంబాల దగ్గరకు వచ్చి బ్యాంక్ అకౌంట్ లు, ఆధార్ కార్డులు అడుగుతున్నారు, దేనికి అని ప్రశ్నిస్తే పై అధికారులు తీసుకోమని చెప్పారని అంటున్నారు, ఏమి జరుగుతుందో అని భీతిల్లుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. అండగా ఉండాలని విన్నవించారు. శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ మీకు అండగా ఉంటానని, సమస్యని శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేంత వరకు పోరాడతానని హామీ ఇచ్చారు. తాడేపల్లి మండలం ఉపాధ్యక్షుడు శ్రీ సామల నాగేశ్వరావు, మంగళగిరి పట్టణ ప్రచార కార్యదర్శి శ్రీ నందం మోహన్ రావు తదితరులు ఉన్నారు.

## మంత్రులు, వైసీపీ నేతల పై జనసేన నాయకుల ఆగ్రహం




కడప ( జనస్వరం ) : మంత్రి పెర్నేని నాని, వైసీపీ నేతలు అచొచ్చిన ఆంబోతుల్లా, పిచ్చి కుక్కల్లా మొరిగినంత మాత్రాన వాస్తవాలు అవాస్తవాలు అయిపోతాయనని జనసేన కడప నగర అధ్యక్షులు మాలే శివ ప్రశ్నించారు. కడప నగరంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పులివెందులలో జనసేనాని పవన్ కళ్యాణ్ పై వైసీపీ నేతలు కేసులు పెట్టడంపై ఘాటుగా స్పందించారు. వైసీపీ నేతల తాటాకు చప్పుళ్లకు జనసైనికులు బెదిరే ప్రసక్తే లేదని స్పష్టం చేసారు. రాయలసీమను రత్నాల సీమగా జనసేన అభివర్ణించారని వాటిని ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదని నిలదీశారు. పులివెందుల గురించి రాష్ట్ర ప్రజలందరికి బాగా తెలుసునని పేర్కొన్నారు. సౌమ్యుడు, మృదు స్వభావి మాజీ మంత్రి, సీఎం జగన్ స్వయానా చిన్నాన్న వివేకా రెండేళ్ల క్రితం హత్యకు గురైతే రెండేళ్లుగా ఎప్పటికి వరకు దోషులెవరో తేల్చక పోవడం జగన్ చేతగాని తనం కాదా అని నిలదీశారు. స్వంత చెల్లెలుకే న్యాయం చెయ్యలేని జగన్ రాష్ట్రంలోని మహిళకు ఏమి న్యాయం చేస్తారని సూటిగా ప్రశ్నించారు. నాని నోరు అదుపులో పెట్టుకోకపోతే పరిణామాలు తీవ్రంగా వుంటాయని హెచ్చరించారు. మీలా అవినీతి సొమ్ముతో రాజకీయాలు చెయ్యడం లేదని అలంటి స్వభావం జనసేనానిది కాదన్నారు. మీలా రాజకీయాలు చెయ్యాలని అనుకుంటే 151 సీట్లు వచ్చేవి కాదన్నారు. పే టీ ఎం బ్యాచులు మొరగడాన్ని తిప్పి వాస్తవాలేమిటో గ్రహించాలని చెల్లెలుకే న్యాయం చెయ్యలేని జగన్ అసమర్థుడు కాదా అని నిలదీశారు.

## వైసీపీ దౌర్జన్యాల గురించి జిల్లా కలెక్టర్ కు విన్నవించిన జనసేన నాయకులు



అనంతపురం (జనస్వరం ):అనంతపురం జిల్లా పుట్టపర్తి నియోజకవర్గంలో ఎర్రంపల్లి ఎంపిటిసి స్థానంలో జనసేన పార్టీ తరుపున చింతలప్ప గారు పోటీ చేశారు. ఆయనకు మద్దతుగా జిల్లా జనసేన నాయకులు, స్థానిక జనసైనికులు ప్రచారంలో భాగంగా తిప్పాబట్లపల్లి గ్రామానికి వెళ్లారు. అక్కడ ఉన్నటువంటి స్థానిక వైసీపీ నాయకులు ప్రచారం నిమిత్తం వచ్చిన జనసేన నాయకులను, జనసైనికులను భయభ్రాంతులకు గురి చేశారు. ఇక్కడికి ప్రచారానికి వస్తే చంపేస్తామని వైసీపీ నాయకులు బెదిరించారు.జనసేన నాయకులని, జనసైనికులని కట్టెలతో దాడి చేయడమే కాకుండా, జెండాలను చించారు. జనసేన నాయకులు ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎవరైనా ఎక్కడైనా ప్రచారం నిర్వహించుకోవచ్చని, అది హక్కు అని అన్నారు. ఈరోజు వైసీపీ నాయకులు అధికార మదంతో ప్రజలను భయభ్రాంతులకి గురి చేయడం అప్రజాస్వామ్యం అన్నారు. భవిష్యత్తులో వైసీపీ నాయకులు, కార్యకర్తలు చేసే ఆగడాలకు ఖచ్చితంగా శిక్షలు తప్పవని అన్నారు. త్వరలోనే ప్రజలు వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు వస్తాయని అన్నారు. తదనంతరం జనసేన నాయకులు, జనసైనికులు కలసి కలెక్టర్ గారిని కలసి వినతి పత్రాన్ని అందించారు. ప్రచారాన్ని అడ్డుకున్న వైసీపీనాయకులమీదతక్షణమేచర్యలు తీసుకోవాలనికోరారు. ఈకార్యక్రమంలోజనసేన నాయకులు ఈశ్వరయ్య, మారుతి ప్రసాద్, పవనిజం రాజు, హరీష్, ఆదినారాయణ, సంతోష్, దేవన, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో ఘనంగా బాబు జగ్జీవన్ జయంతి వేడుకలను నిర్వహించిన జనసేన నాయకులు



రాజంపేట ( జనస్వరం) : రాజంపేట నియోజకవర్గం, T సుండుపల్లి మండలంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 114 జయంతి కార్యక్రమన్ని సుండుపల్లి మండల కేంద్రమైన స్థానిక మండల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జయంతిని జనసేన నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సత్కరించటం జరిగింది. జనసేనపార్టీ నాయకులు రామశ్రీనివాసులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ గారు 37 సంవత్సరాలు సుదీర్ఘంగా Mla, మంత్రి, ఉపప్రదాని వరకు కొనసాగి బడుగు బలహీన వర్గాలకు సేవ చేసినటువంటి మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు. చెన్నక్రిష్ణ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే బాబు జగ్జీవన్ రామ్ గారు కుల అంటరానితనాన్ని వ్యతిరేకించి అన్ని కులాలని సమానం అని చాటి చెప్పిన మహనీయుడు అని అన్నారు. మనము చదువుకునే రోజుల్లో ఉపాధ్యాయులు మూడు కుండల్లో నీరు పెట్టి అగ్రవర్ణ కులము BC కులాలను కేటాయిస్తే ఆ కుండలను రాయితో పగలగొట్టి అన్ని కులాలు సమానం అందరూ ఒకే కుండలో నీరు తాగాలి అని చాటి చెప్పిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ గారు అని అన్నారు.

## తిరుపతిలో జనసేన – బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాధికారంలో సామాజిక న్యాయం – అణగారిన వర్గాల సమావేశము

( మొదటి పేజీ తరువాయి )


ప్రజలకు సమానత్వం కల్పిస్తుందన్నారు. ఇటీవల బిజెపి కార్యకర్త స్వామి పరిపూర్ణానంద స్వామి చెప్పిన విషయాన్ని గుర్తు చేస్తూ తిరుమల కొండ పైన ఉన్న వెంకన్నకు ఫ్యాను అవసరం లేదు ,సైకిలు అసలే అవసరంలేదు, ఆయనకు లక్ష్మీదేవి నివాసమైన కమలం కావాలని చెప్పిన మాటలను గుర్తు చేశారు. భారతదేశంలో బిజెపి ఆవిర్భవించిన తొలి రోజులలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ ఇది మత పార్టీ కొత్త పార్టీ, ఇతర మతాలకు ఇక్కడ సమానత్వం ఇవ్వలేరు అని అని ప్రచారం చేశారు. ఈ చెడు ప్రచారాలకు విరుద్ధంగా బిజెపి సర్వమత సమానత్వం, సకల జనుల సమానత్వం పాల ద్వారా ప్రజలకు తెలియజేస్తోందన్నారు. బిజెపి జాతి కోసం ఆవిర్భవించిన పార్టీ, జాతి అంటే సకల జనుల సమానత్వమే. ఇటువంటి పార్టీని అంతమొందించాలని ఈ పార్టీ ఆవిర్భావం నాడే ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. కానీ ఆనాడు నాయకుల త్యాగనిరతి నిరాడంబరత విశాల దృక్పథం పార్టీని ఈనాడు దేశవ్యాప్తంగా విస్తరించేలా చేసింది. తిరుపతి ఉప ఎన్నికలలో మాజీ ఐఏఎస్ అధికారిని పాలనా రంగంలో విశేష అనుభవం గల వ్యక్తి రత్నప్రభ ఎంపీగా గెలిపించండి అది తిరుపతి అభివృద్ధికే కాక యావత్ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

## జనసేన అభ్యర్థులపై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

( మొదటి పేజీ తరువాయి )

పార్టీ నాయకుల ఆగడాలు శృతిమించి పోతున్నాయని అధికారులు సైతం చూసిచూడనట్లు వివరిస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీస్తున్నారని, తమ కుటుంబం పేద ప్రజల కోసం కోట్లాది రూపాయల విలువ చేసే భూములను దానం చేశామని అలాంటి మాపై వైసీపీ నాయకులు దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ పద్ధతి మానుకోకపోతే త్వరలోనే ఉద్యమ కార్యాచరణ రూపొందించి అధికార పార్టీకి తగిన గుణ పాఠం చెబుతామన్నారు. అంతేగాక రేగాటిపల్లి గ్రామంలోని దళితులపై కూడా అధికార పార్టీ నాయకులు దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారికి త్వరలో ప్రజలే తగిన గుణపాఠం పలుకుతారు అన్నారు.

## ముమ్మిడివరం నియోజకవర్గంలో జనసేనలో చేరికలు



జనసేన పార్టీ సిద్ధాంతాలు, జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ నిబద్ధత నచ్చి పలువురు పార్టీలో చేరుతున్నారు. ముమ్మిడివరం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పితాని బాలకృష్ణ సమక్షంలో ఐ. పోలవరం మండలం తిళ్లకుప్ప గ్రామానికి చెందిన దాదాపు వంద మంది తెలుగుదేశం పార్టీ నుంచి జనసేన పార్టీలో చేరారు.

## జనసేన ప్రెస్ నోట్స్

### రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పాతాళంలోకి వెళిపోయింది.

తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ జె.పి.నడ్డా గారు, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు నెల్లూరు జిల్లా నాయుడుపేటలో ఈ నెల 12వ తేదీ సాయంత్రం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు వెల్లడించారు. నెల్లూరు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలైన సర్వేపల్లి, గూడూరు, సూళ్ళూరుపేట, వెంకటగిరి ప్రజలకు అనువైన ప్రాంతమని నాయుడుపేటలో బహిరంగసభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు పార్టీల అధ్యక్షులు పాల్గొంటున్న ఈ సభలో ప్రతి ఒక్క జన సైనికుడు, నాయకుడు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



సభ ఏర్పాట్లు పర్యవేక్షించడానికి నాయుడుపేట వెళ్లిన శ్రీ మనోహర్ గారు శనివారం సాయంత్రం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోంది. రోజు రోజుకి ఆరిక పరిస్థితి 'దిగజారిపోతుంది. మంత్రులు, శాసన సభ్యులకు ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని అధికారులపై పెత్తనం చలాయించడానికి ఉపయోగిస్తున్నారు తప్ప, ప్రజాసేవకు మాత్రం ఎవరూ ఉపయోగించడం లేదు. తమ పాలన అద్భుతంగా ఉందని రోజూ వీళ్లు గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజలు చెప్పడం లేదు. మద్యం ఆదాయం రూ.15వేల కోట్లుకు తీసుకువెళ్తారట రాష్ట్ర అర్థిక పరిస్థితి పాతాళంలోకి వెళ్లిపోయింది. కనీవినీ ఎరుగని రీతిలో రుణాలు తీసుకుంటున్నారు. పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న పన్నులు రాబోయే పదేళ్లలో ఎంత స్థాయిలో ఆదాయాన్ని వస్తుందో చెప్పి అప్పులు తెచ్చుకుంటున్నారు. మద్యం అమ్మకాలను చూపించి రుణాలు వాడుకుంటున్నారు. ఇప్పుడు రూ.10వేల కోట్లు ఉంటే రాబోయే రోజులు రూ.15 వేల కోట్లు ఉంటుందని చెప్పి అప్పు తెస్తున్నారు పాదయాత్రలో సంపూర్ణ మద్యపాన నిషేధం అని చెప్పి ఇప్పుడు మద్యాన్ని ఆదాయవనరుగా మార్చేశారు. పెన్షనర్లకు 10వ తేదీ వరకు పెన్షన్ ఇచ్చే పరిస్థితే రాష్ట్రంలో లేదు.

తమ జీవితాలను పణంగా పెట్టి మన ప్రాణాలను కాపాడే 104 సంచార వైద్యశాలల సిబ్బందికి కొన్ని నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం వేధిస్తోంది. అంబులెన్స్ డ్రైవర్లు, టెక్నిషియన్లు, డాక్టర్స్... మనకు ఫ్రంట్ లైన్ వారియర్స్. వాళ్లకు ఇవాళ జీతాలు ఇవ్వలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉంది. ధనవంతుడుగా భావించుకొనీ ముఖ్యమంత్రి గారుగానీ, పిట్టకథలు చెప్పే ఆర్థికమంత్రిగారు గానీ ఎందుకు ఆదుకోలేకపోతున్నారు? ఏం చేస్తున్నారు? ఎందుకు నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారు? జనస్న అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చెప్పినట్లు... ప్రతి ఒక్కరు ధైర్యంగా నిలబడే సమయం వచ్చింది. ఒక మార్పు కోసం చిత్తశుద్ధితో ఓటు వేయండి. ప్రజలకు మేలు చేసే విధంగా భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలు అండగా నిలబడతాయి. రాష్ట్రంలో శాంతి భద్రతలు దిగుజారిపోతున్నాయి. దళితులపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసే పరిస్థితి దాపురించింది. గతంలో ఎన్నడూ చూడని విధంగా ఎస్పీలపై వారి సామాజిక వర్గానికి చెందిన వారితోనే కేసులు పెట్టిస్తుంది ఈ ప్రభుత్వం. న్యాయం చేయాలని అడిగిన రైతాంగంపై కేసులు, సోషల్ మీడియాలో మెసెజ్ ఫార్వర్డ్ చేస్తే యువతపై కేసులు పెట్టి జైల్లో వేసి వేధిస్తున్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో ప్రధాని శ్రీ మోదీ గారి నాయకత్వం, రాష్ట్రంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంలో రాష్ట్రానికి మేలు జరుగుతుంది. సామాన్యుడు ఎక్కడా ఇబ్బంది పడే పరిస్థితే ఉండదు. ప్రధాని శ్రీ మోదీ గారు మన రాష్ట్రానికి మేలు చేసేలా నిర్ణయాలు. తీసుకుంటారనే నమ్మకంతో కలిసి ముందుకు వెళ్తున్నాం వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి. కలిసి ప్రయాణిస్తున్నాం. ప్రతి జనసైనికుడు, నాయకుడు బాధ్యత తీసుకొని సభను విజయవంతం చేయాలని అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి తరపున మనస్ఫూర్తిగా కోరుతున్నాను" అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పి.ఏ.సి. సభ్యులు డా.పి.హరిప్రసాద్, శ్రీ సిహెచ్.మనుక్రాంత్ రెడ్డి, బిజేపీ నేత శ్రీ దాసరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన నాయకుల ఇళ్లపైనా.. మహిళలపై దాడులు హేయకరం

ఎన్నికల్లో బలమైన పోటీగా నిలిచారనే రాజకీయ కక్షతో జనసేన నాయకులు, మహిళ కార్యకర్తలపై అధికార పక్షంవాళ్లు దాడులకు, బెదిరింపులకు పాల్పడటం అత్యంత హేయకరమైన చర్య. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక భాగం. తమకు ఎదురే నిలబడకూడదనే వైసీపీ వాళ్ళ ధోరణి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోంది. అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని రేగాటిపల్లిలో మా పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు శ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి ఇంటిపై వైసీపీ వర్గం దాడికి పాల్పడ్డ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆ గ్రామంలో శ్రీమతి చిలకం ఛాయాదేవి గారు ఎన్నికల ఏజెంట్ గా వ్యవహరిస్తుంటే అధికార పార్టీ బెదిరింపులకు దిగుతోంది. ఎస్సీ వర్గానికి చెందినవారిని దుర్భాషలాడి, దాడి చేయడం వైసీపీ అధికార అహంకారాన్ని తెలుపుతుంది. ఈ సమయంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత పోలీసు యంత్రాంగంపై ఉంది. ఆ దిశగా పోలీసు అధికారులు ఈ దాడులకు, బెదిరింపులకు పాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్టానికి అనుగుణంగా పని చేసి ఎన్నికల సమయంలో పోలీసులు అధికార పక్షానికి అండగా నిలుస్తున్నారనే అపప్రధను తొలగించుకోవాలి.ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల కమిషన్ హడావిడిగా, తప్పుల తడకగా నిర్వర్తిస్తోంది. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అమలాపురం నియోజకవర్గంలో సాకుర్రు గున్నేపల్లిలో జనసేన పార్టీ గుర్తు లేకుండా బ్యాలెట్ పత్రాలు ఇవ్వడం ఎస్.ఈ.సి. నిర్లక్ష్య ధోరణిని తెలియచేస్తోంది. అధికార పక్షానికే వత్తాసు పలకాలి అనుకొంటే కేవలం వైసీపీ గుర్తును మాత్రమే వేసి బ్యాలెట్ పత్రాలు ఇవ్వాల్సింది అని నాదెండ్ల మనోహర్ గారు అన్నారు.

### స్థానిక ఎన్నికలు ఉండగా ఉప ఎన్నికలో గాజు గ్లాసు గుర్తు ఎలా కేటాయిస్తారు?

జనసేన పార్టీ గుర్తు అయిన గాజు గ్లాసును తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికలో మరో పార్టీకి ఏ విధంగా కేటాయిస్తారు అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పి.ఏ.సి.) ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రశ్నించారు. రాష్ట్రంలో స్థానిక ఎన్నికలకు షెడ్యూల్ నడుస్తోంది... అక్కడ జనసేన అభ్యర్థులు గాజు గ్లాసు గుర్తుపై పోటీ చేస్తున్నారు, తిరుపతి ఉప ఎన్నికలో మరొకరికి ఆ గుర్తు ఇవ్వడం ద్వారా గందరగోళం సృష్టిస్తున్నారు అన్నారు.

ఈ అంశంతోపాటు ఉప ఎన్నికలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న తీరుపై కేంద్ర ఎన్నికల సంఘానికి బీజేపీ, జనసేన బృందం సోమవారం సాయంత్రం ఢిల్లీలో ఫిర్యాదు చేసింది. కేంద్ర మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ ముక్తార్ అబ్బాస్ నఖ్వీ గారు, బీజేపీ రాష్ట్ర వ్యవహారాల కో-ఇంచార్జ్ శ్రీ సునీల్ దేవధర్ గారు, ఎంపీలు శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు గారు, శ్రీ సుజనా చౌదరి గారు, శ్రీ సి.ఎమ్.రమేశ్ గారు, జనసేన పి.ఏ.సి. ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ కమిషనర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

ఈ సందర్భంగా శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "రాష్ట్రంలో అధికార పార్టీ స్థానిక యంత్రాంగాన్ని ఉపయోగించుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న తీరుపై సమగ్రంగా కేంద్ర ఎన్నికల సంఘానికి తెలియచేశాం. స్థానిక ఎన్నికల్లో మా పార్టీ నుంచి నిలబడిన అభ్యర్థుల కోసం గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయమని ప్రచారం చేస్తున్నాం. ఈ సందర్భంలో తిరుపతి ఉపన్నికలో గాజు గ్లాసు గుర్తును మరో పార్టీకి ఏ విధంగా కేటాయిస్తారు. తిరుపతి ఉప ఎన్నిక ప్రక్రియ ఉండగా మరో ఎన్నికల ప్రక్రియను ఏ విధంగా చేపడతారు అనే విషయాన్ని కూడా మా బృందం ఈసీ దృష్టిలో ఉంచాం. తిరుపతి ఉప ఎన్నికల ప్రచారానికి ఆటంకం కలిగించే విధంగా స్థానిక ఎన్నికల నిబంధనలు తీసుకువచ్చారు. జనసేన-బీజేపీ కూటమి నుంచి అభ్యంతరాలను ఈసీకి తెలియచేశాం. సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం" అన్నారు.

## జనసైనిక్ పంచ్

**శ్రీనివాస్ కుసంపూడి** ( జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి )

» పండుగల రద్దీ పేరుతో ప్రభుత్వమే ఆర్టీసీ రేట్లు పెంచి ప్రజల జేబులు గుల్ల చేయొచ్చు. ప్రైవేటు బస్సు ఆపరేటర్లు రోజువారీ దోపిడీ చేసుకోవచ్చు. వకీల్ సాబ్ సినిమాకి 3 రోజులు రేట్లు పెంచితే మాత్రం కొంపలు మునిగిపోయినట్లు ఆఘమేఘాల మీద జీవోలు తీసుకురావడమా? ఇదెక్కడి న్యాయం పేర్ని నాని గారూ?

» కాపు కార్పొరేషన్ కి ఈ ప్రభుత్వం కేటాయించిన నిధులెన్ని? ఖర్చు పెట్టింది ఎంత? కార్పొరేషన్ ద్వారా ఎంతమంది కాపు యువతకి ఉపాధి అవకాశాలు కల్పించారు?వీటి వివరాలు కాపు కార్పొరేషన్ చైర్మన్ జక్కంపూడి రాజా గారి వద్దనైనా ఉన్నాయంటారా?

### దూసనపూడి సర్పంచ్ మీద హత్యాయత్నం వైసీపీ రాక్షసత్వానికి నిదర్శనం

భీమవరం నియోజకవర్గం వీరవాసరం మండలంలోని దూసనపూడి గ్రామ సర్పంచ్, జనసేన నాయకుడు శ్రీ యర్రంశెట్టి నాగసాయి గారిపై వైసీపీ వర్గంవారు హత్యాయత్నానికి పాల్పడటం అధికార పార్టీవాళ్ళ రాక్షసత్వాన్ని తెలియచేసింది. భీమవరం ప్రాంతంలో వైసీపీని పంచాయతీ ఎన్నికలలో ప్రజలు ఛీత్కరించారు. అదే ఫలితం ఇప్పుడు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ పునరావృతం అవుతుందనే ఉద్దేశంతోనే జనసేన నాయకులని, ప్రజల్ని భయభ్రాంతులకు గురిచేస్తోంది ఆ రాక్షస పార్టీ.

శ్రీ యర్రంశెట్టి నాగసాయి గారిపై హత్యాయత్నాన్ని జనసేన పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈ ఘటన గురించి తెలుసుకున్న శ్రీ పవన్ కల్యాణ్ గారు ఎప్పటికప్పుడు శ్రీ నాగసాయి గారి ఆరోగ్యం గురించి వాకబు చేస్తున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వీరవాసరం మండలంలోని మత్స్యపురి గ్రామంలో జనసేన మద్దతుదారులు పంచాయతీ ఎన్నికల్లో గెలిచాక వైసీపీ గూండాలు చేసిన దాడులు, భీమవరం ఎమ్మెల్యే సృష్టించిన భయానక పరిస్థితులకు దూసనపూడి సర్పంచ్ మీద హత్యాయత్నం కొనసాగింపుగా ఉంది. కచ్చితంగా ఇలాంటి దాడులకు బలంగానే ప్రజాస్వామ్య పద్ధతుల్లో బదులిస్తాం.

ఎన్నికల సమయంలో వైసీపీ గూండాలు ప్రత్యర్థులపైదాడులకుపాల్పడి,హత్యాయత్నానికి ఒడిగడుతుంటే పోలీసు యంత్రాంగం ఎందుకు అదుపు చేయలేకపోతుంది? నిన్నటి పరిషత్ ఎన్నికల్లో వైసీపీ వాళ్ళు యథేచ్ఛగా రిగ్గింగ్ కు పాల్పడటం చూశాక రాష్ట్ర ఎన్నికల సంఘం చేష్టలుడిగి, అలంకారప్రాయంగా మారిందన్న విషయం ప్రజలకు అర్థమైంది. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం పెరికపాడు పోలింగ్ బూత్ లో.. ఓటర్లు వెళ్ళక ముందే బ్యాలెట్ పత్రాలపై వైసీపీ గుర్తుపై ముద్రలు వేశారంటే ఇక ఎన్నికలు ఎందుకు? తప్పుల తడకగా బ్యాలెట్ పత్రాలు ముద్రించారు...

( మిగతా వెబ్సైట్ లో చదవగలరు.)

## జనసేన నాయకుడు కొలిశెట్టి నరేష్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం



ఖమ్మం (జనస్వరం) : ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం బీసీ కాలనీలో దుగ్గిరాల నాగరాజు నివాసం ఉంటున్నారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈయన తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు. తల్లి శేషమ్మ కళ్లు కనపడవు మరియు ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతుంది. తల్లి ఆరోగ్యం చూసుకుంటూ కూలి పనులు చేస్తూ బ్రతికేవాడు నాగరాజు. వారం రోజుల క్రితం లివర్ కిడ్నీ ఇన్ఫెక్షన్ రక్తహీనతతో బాధపడుతూ చాలా ప్రమాదకర పరిస్థితిలో గాయత్రి ప్రథమ చికిత్స కేంద్రంకి తీసుకొనివచ్చారు. డాక్టర్ కొలిశెట్టి నరేష్ పరీక్షించి ఆక్సిజన్ లెవెల్స్ పూర్తిగా పడిపోయి రక్తం 1 గ్రామ్ మాత్రమే ఉంది. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికికి పంపించారు. నాగరాజు కుటుంబ పరిస్థితిని డాక్టర్ కొలిశెట్టి నరేష్ గారి సహాయం కోరగా తను స్థాపించిన గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ సభ్యుల నుంచి మరియు సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా కొంతమంది సహాయ సహకారాలు అందించారు. 10,216 రూపాయలు రాగా ఆ మొత్తాన్ని ఖమ్మం జిల్లా జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు చేతులమీదుగా నాగరాజు పెద్దమ్మకు అందజేశారు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు మాట్లాడుతూ సోషల్ మీడియాలో జనసేన నాయకులు కొలిశెట్టి నరేష్ గురించి తెలుసుకొని వీరు చేసే సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయి అని అభినందించారు. మీరు సహాయం చేస్తూ, పదిమందితో సహాయం చేయించడం గొప్ప మానవత్వం అన్నారు. నాగరాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ జనసేన పార్టీ తరుపున, గాయత్రి హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ తరుపున కొలిశెట్టి నరేష్ గారు చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు.

## విశాఖలో 108 అంబులెన్స్ సర్వీసెస్ వైఫల్యం పై కలెక్టర్ కు వినతినందించిన జనసేన నాయకులు




విశాఖపట్నం ( జనస్వరం ) : ఇటీవల ఎన్ఏడి విశాఖపట్నంలో జంక్షన్ లో జరిగిన యాక్సిడెంట్ లో గీత అనే అమ్మాయి ప్రాణాలు కోల్పోయింది. ప్రైవేట్ బస్సు అజాగ్రత్త వల్ల తీవ్రగాయాలతో కొట్టుమిట్టాడుతున్న సుమారు రెండు గంటలు 108 అంబులెన్స్ రాకపోవడంతో చివరికి సిమెంట్ వ్యాన్లో ఆస్పత్రికి తీసుకెళ్లడం జరిగింది. హాస్పిటల్ తీసుకెళ్లిన కొంతసేపటికే ప్రాణాలు కోల్పోయింది . ఎన్ఏడి వంటి సిటీ జంక్షన్ లో 108 సర్వీస్ రెండు గంటలు అయినా రాకపోవడం పై విచారణ జరిపించాలని, అదే విధంగా జిల్లాలోఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని విశాఖ జిల్లా కలెక్టర్ గారికి వినిపించడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వేల అంబులెన్సులు ప్రారంభించామని ప్రచారాలకే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. అన్ని వేల అంబులెన్సులు ఉండి కూడా విశాఖ మహానగరంలో ఒక అమ్మాయి ప్రాణాన్ని కాపాడలేకపోయారని ప్రభుత్వాన్ని విమర్శించారు. జిల్లా జనసేన నాయకులు శివప్రసాద్ రెడ్డి గారు మరియు ధర్మశాల టీం సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 22వ డివిజన్ సమస్యల పరిష్కారంపై ఆంధ్రా యూనివర్సిటీ వీసీకి వినతిపత్రం




విశాఖపట్నం ( జనస్వరం ) : ఆంధ్ర యూనివర్సిటీతో ముడిపడి ఉన్న విశాఖ 22వ డివిజన్ సమస్యల పరిష్కారంపై జనసేన పార్టీ కార్పోరేటర్ శ్రీ పీతల మూర్తి యాదవ్ దృష్టి సారించారు. సమస్యలన్నింటినీ వినతి పత్రం రూపంలో వైస్ ఛాన్సలర్ శ్రీ ప్రసాదరెడ్డికి విన్నవించారు. పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. 22వ డివిజన్ యూనివర్సిటీ సరిహద్దు ఆధారంగా విభజించిన నేపథ్యంలో నార్త్ క్యాంపస్ గేటు మూసివేయడం వల్ల వందలాది మంది ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా మారిందని శ్రీ మూర్తి యాదవ్ ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీకి వెళ్లేందుకు కూడా మూడు కిలోమీటర్లు చుట్టు తిరిగి రావాల్సి వస్తోందన్నారు. రైతు బజారు, పోలీస్ స్టేషన్లు దూరంగా జరిగిపోయినట్టు అయ్యిందన్నారు. గతంలో మాదిరి రహదారి సదుపాయం కల్పించాలని ఉప కులపతిని కోరినట్టు వెల్లడించారు. డివిజన్ ప్రజలు పదే పదే విద్యుత్ అంతరాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. సబ్ స్టేషన్ నిర్మాణానికి వర్సిటీ నుంచి 200 గజాల స్థలం కేటాయిస్తే ఆ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల యూనివర్సిటీ విద్యుత్ సమస్యలు సైతం తీరుతాయన్న విషయాన్ని వీసీ దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. ఇక కొత్తరేసపువానిపాలెం పెట్రోల్ బంక్ సమీపంలో నిర్మిస్తున్న సెల్‌టవర్‌పట్ల ప్రజల్లో ఆందోళన ఉందని దాన్ని మరో ప్రాంతానికి తరలించాలని కోరారు.

## అఖిల కర్నాటక పవన్ కళ్యాణ్ యువత ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులు



కర్నాటక ( జనస్వరం ) : అఖిల కర్నాటక పవన్ కళ్యాణ్ యువత జనసేన టీం వారి ఆధ్వర్యంలో ఛతీష్ ఘడ్ ఘటనలో మృతి చెందిన వీర జవాన్లకు నివాళులు అర్పిస్తూ కర్ణాటకలోని యలహంక ప్రాంతంలో కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల కర్ణాటక పవన్ కళ్యాణ్ యువత జనసేన టీం సభ్యులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు విడిచిన వీర జవాన్లకు భారతదేశం ప్రజలందరి తరపున ఘన నివాళులు అర్పిస్తున్నామని వాళ్ళు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి ఇంకా ఆచూకీ తెలియని జవాన్లను క్షేమంగా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ భారత జవాన్లకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, రాజేష్, మహేష్, దామోదర్, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడులో జనసేన పార్టీ ఆధ్వర్యంలో శ్రీ బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



కృష్ణా ( జనస్వరం ) : జనసేన పార్టీ ఆధ్వర్యంలో నూజివీడు స్థానిక బాపునగర్ నందు గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాట్లాడుతూ జగ్జీవన్ రాం గారు పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త. బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చారు అని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారు అని అన్నారు. గత ప్రభుత్వం ఇప్పటి ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలకి వాళ్ళ పేర్లు వాళ్ళ ఇంట్లో వాళ్ళ పేర్లు తప్ప ఇలాంటి మహనీయుల పేర్లను ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు. జనసేన అధికారంలోకి వస్తే తప్పకుండా ఇలాంటి మహానుభావులందరికి తగిన గుర్తింపు నీ తీసుకుని వస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.


జన స్వరం
అక్షరమే ఆయుధం
www. Janaswaram.com

## పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైన వాణిని వినిపించాలనుకుంటున్నారా ? మీ నియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా ? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా ? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl